# ప్రబంధము

●

సెలవలు ఇవ్వగానే ఇద్దరమూ కలిసి బయలు దేరాము.

శంకరానికీ నాకూ ప్రాణస్నేహం. ఏపొరపొచ్చెమూ లేకుండా తోడునీడగా, జీవికాజీవులము అయి మెలగుతూ న్నాము. హాస్టలులో కూడా, వార్డెనుతో పోట్లాడి ఒకే గదిలో ఇద్దరమూ ఉండే ఏర్పాటు చేయించుకున్నాము.

—మొదట, బెంగుళూరులో వెకేషన్ గడిపేద్దామనుకున్నాము. నాకు, గోమతేశ్వరుణ్ణి, బేలూరి దేవాలయ శిల్పసౌభాగ్యాన్ని దర్శించి రావలెనని ఎంతో ఉబలాటంగా ఉంది. పనిలోపనిగా మైసూరు వెళ్ళి, సంస్కృతగ్రంథాలు కూడా కొని తెచ్చుకోవచ్చునుగదా అనుకున్నాను. శంకరానికి యకాయకిని పూనాకొట్టేసి ప్రభాత్ నగర్‌లో ప్రదక్షిణాలు చేస్తూ ఉందామని...అసలు అతనికి అదీ మనసులో ఊహ: కాని, నాకు సంగతి తెలుసును కాదూ, కర్మంచాలక ఏ శాంతా ఆప్టేఅయినా కంటపడటం సంభవించిందో, ఇక మళ్ళా ఇంతలో తిరుగురైలు ఎక్కించడం నా తరంగాదు. అందుకని ఆ ప్రయాణం పడగొట్టేశాను.

సంగీత సప్తాహం జరుగుతోన్నదికదా, పోనీ పట్నం లోనే దిగబడిపోయి, తమిళగానవాహినిలో మునకలు వేయ

కూడదా అని, ఇంకో ఆలోచన చెప్పాడు. నాకు అదీ నచ్చ లేదు. ముచ్చటకైనా మనగాయకులలో ఒక్కడినైనా వాళ్లు కచేరీకి పిలవనప్పుడు, ముడుపు దర్శించుకుని మనం ఆ అరవ పాద వినడానికి ఎందుకు తయారు కావలెనని, ఆంధ్రాభిమానం మస్కాతో ఆ ధోరణి మాన్పించాను.

ఇంటికి వెళ్ళడం ఇద్దరికీ మనస్కరించలేదు. తర్జన భర్జనలమీద ఏలాగైతేనేం చివరకు కూడబలుక్కుని, ఒక మాటమీదకువచ్చి మాతామహస్థానానికి ప్రయాణమైనాం.

మా తాతగారిఊరూ, శంకరంతల్లి పుట్టిల్లూ ఒకటే. ఆయింటికీ ఈయింటికీ ఒక అరమైలుదూరం ఉండవచ్చును. మా యిద్దరికే స్నేహంకానీ, ఉభయకుటుంబాలకూ విశేష పరిచయంలేదు.

—రైలుదిగి శంకరం వాళ్ళవాళ్ళయింటికి వెళ్ళి పోయినాడు తిన్నగా. సాయంకాలము కాని తిరిగి కలుసుకోలేదు. ఆనాడే ఆతని తాత ముత్తవ లిద్దరూ ఇంటికి మనమణ్ణి కాపలాపెట్టేసి రామేశ్వరం వెళ్ళిపోయినారుట, వారం పదిరోజులలో అల్లాతిరిగివస్తామని —మళ్ళా కాలేజీ తెరిచేవేళకు శంకరం బయలుదేరడానికి ఇబ్బందిరాకుండా.

మాయింటికివచ్చి నాతోబాటు భోజనంచేస్తూ ఉండవచ్చుననీ, తాతగారు చాలా సౌమ్యులూ సరసులున్నూ గనుక అన్యథా భావించకపోవడం అటుండగా, నీవు ఒంటరిగా చేయికాల్చుకుంటూఉండటం చూసికూడా, చేతిల్లో గరిటె లాక్కుని గిరవాటువేసి, మనయింటికి తీసుకువచ్చి నీతోబాటు మడిగట్టించకుండా చూస్తూ ఊరుకున్నావా,

గృహస్థధర్మంలో అది చాలా తప్పుకాదా అని చాలా నొచ్చుకుంటాడనీ ఎన్నోవిధాల చెప్పిచూశాను. కాని ఒప్పించలేకపోయినాను.

మొదట రెండుమూడురోజులు అసలు కనిపించడమే మానివేశాడు. చూసిచూసి ఇది పనిగాదనుకుని, ఏలాగైతేనేం మెడలువిరిచి, కాఫీకన్నా నాదగ్గరకు వచ్చేలట్టు బ్రతిమాలి, అతనిచేత పట్టుబలవంతాన తలఊపించాను. అప్పటినుంచీ ఉదయం, సాయంకాలం వస్తూండేవాడు. అదైనా తాతగారికంటబడకుండా: కనబడితే ఆయన నిలవేసి మొహమాటపెడతాడేమోనని భయం.

నాలుగురోజులు గడిచిపోయినవి, ఏ విశేషమూ లేకుండా. ఇక కథ మొదలూ – శంకరం అసలే రసావేశందారుడు. అందులో కవి. అంతకన్నా ప్రాచీనప్రబంధ మర్యాదలూ, ఆ వైభవాలూ అంటే చెవి కోసుకునే ఛాందసస్వభావం కలవాడు. ఒంటరితనం, విహరించుతూ ఊహాలు రేగించుకునేందుకు ఆవరణలో నందనాన్ని మించే వనం – ఇక చూసుకో, ఏదో మునగకుండా ఏలా ఉంటుంది?

చెప్పకునేందుకు, నాకన్న ఆప్తులెవరూలేరు. ఓపట్టాన మనసువిప్పి ఇంకొకరితో చెప్పేందుకూ బిడియము. చెప్పందే, మనస్సులో బాధ తెలియచెప్పుకొందీ వీలులేదు. వచ్చి, నాదగ్గర ప్రారంభించాడు. ఆరోజు కారోజు వేదన పెరుగుతూంది, పనేమీజరగదు. గొంతెత్తుకోరికలతో కలవరిస్తూన్నాడా అని విన్నకొద్దీ ఒక్కొక్కప్పుడు నాకు కోపం వస్తూండేది. చెప్పిచెప్పి, కుమిలిపోతూ, చాలా ఖిన్నుడై

కూడదా అని, ఇంకో ఆలోచన చెప్పాడు. నాకు అదీ నచ్చ లేదు. ముచ్చటకైనా మనగాయకులలో ఒక్కడినైనా వాళ్లు కచేరీకి పిలవనప్పుడు, ముడుపు దర్శించుకుని మనం ఆ అరవ సొద వినడానికి ఎందుకు తయారు కావలెనని, ఆంధ్రాభి మానం మస్కాతో ఆ ధోరణి మాన్పించాను.

ఇంటికి వెళ్ళడం ఇద్దరికీ మనస్కరించలేదు. తర్జన భర్జనలమీద ఏలాగైతేనేం చివరకు కూడబలుక్కుని, ఒక మాటమీదకువచ్చి మాతామహస్థానానికి ప్రయాణమైనాం.

మా తాతగారిఊరూ, శంకరంతల్లి పుట్టినిల్లూ ఒకటే. ఆయింటికీ ఈయింటికీ ఒక అరమైలుదూరం ఉండవచ్చును. మా యిద్దరికే స్నేహంకానీ, ఉభయకుటుంబాలకూ విశేష పరిచయంలేదు.

—రైలుదిగి శంకరం వాళ్ళవాళ్ళయింటికి వెళ్ళి పోయినాడం తిన్నగా. సాయంకాలము కాని తిరిగి కలుసు కోలేదు. ఆనాడే ఆతని తాత ముత్తవ లిద్దరూ ఇంటికి మన మణ్ణి కావలాపెట్టేసి రామేశ్వరం వెళ్ళిపోయినారుట, వారం పదిరోజులలో అల్లాతిరిగివస్తామని -మళ్ళా కాలేజీ తెరిచే వేళకు శంకరం బయలుదేరడానికి ఇబ్బందిరాకుండా.

మాయింటికివచ్చి నాతోబాటు భోజనంచేస్తూ ఉండ వచ్చుననీ, తాతగారు చాలా సౌమ్యులూ సరసులున్నూ గనుక అన్యథా భావించకపోవడం అటుండగా, నీవు ఒంట రిగా చేయికాల్చుకుంటూఉండటం చూసికూడా, చేతిలో గరిటె లాక్కుని గిరవాటువేసి, మనయింటికి తీసుకువచ్చి నీతోబాటు మడిగట్టించకుండా చూస్తూ ఊరుకున్నావా,

గృహస్థధర్మంలో అది చాలా తప్పుకాదా అని చాలా నొచ్చుకుంటాడనీ ఎన్నోవిధాల చెప్పిచూశాను. కాని ఒప్పించలేకపోయినాను.

మొదట రెండుమూడురోజులు అసలు కనిపించడమే మానివేశాడు. చూసిచూసి ఇది పనిగాదనుకుని, ఏలాగైతే నేం మెడలువిరిచి, కాఫీకన్నా నాదగ్గరకు వచ్చేటట్టు ప్రతిమాలి, అతనిచేత పట్టుబలవంతాన తలఊపించాను. అప్పటి నుంచీ ఉదయం, సాయంకాలం వస్తూండేవాడు. అదైనా తాతగారికంటబడకుండా: కనబడితే ఆయన నిలవేసి మొహమాటపెడతాడేమోనని భయం.

నాలుగ్రోజులు గడిచిపోయినవి, ఏ విశేషమూ లేకుండా. ఇక కథ మొదలూ - శంకరం అసలే రసావేశం దాపుడు. అందులో కవి. అంతకన్నా ప్రాచీనప్రబంధ మర్యాదలూ, ఆ వైభవాలూ అంటే చెవి తెగ్గోసుకునే ఛాందసస్వభావం కలవాడు. ఒంటరితనం, విహరించుతూ ఊహాలు రేగించుకునేందుకు ఆవరణలో నందనాన్ని మించే వనం - ఇక చూసుకో, ఏదో మునగకుండా ఏలా ఉంటుంది?

చెప్పుకునేందుకు, నాకన్న ఆప్తులెవరూ లేరు. ఓపట్టాన మనసువిడిచి ఇంకొకరితో చెప్పేందుకూ బిడియము. చెప్పందే, మనస్సులో బాధ వెళ్ళబుచ్చుకోందీ వీలులేదు. పనస, నాదగ్గర ప్రారంభించాడు. ఆరోజు కారోజు వేదన పెరుగుతూంది, పనేమీజరగదు. గొంతెమ్మకోరికలతో కలవరిస్తూన్నాడా అని విన్నకొద్దీ ఒకొక్కప్పుడు నాకు కోపం వస్తూండేది. చెప్పిచెప్పి, కుమిలిపోతూ, చాలా ఖిన్నుడై

వంచిన తల ఎత్తకుండా గంటలాది కూర్చుంటాడు. అతనిస్థితీ ఆదుర్దా, పడుతూన్న వేదనా చూసిన కొద్దీ జాలి వేస్తుంది. కాని ఏం చెయ్యగలం? మనకు కేవలం అననుభూతమైన, అపరిచితమైన విషయం!

—అదివరకల్లా చాలా తగ్గుశ్రుతిలో గుసగుసగా ప్రసంగించేవాడల్లా, ఆవాళ ఎందుచేతనో రెచ్చిపోయి, ఊరూ నాడూ ఏకమయేటంత గొంతుకతో ఎత్తుకున్నాడు ఉపన్యాసం. నేను తెల్లబోతూ నోరు మెదల్పకుండా ఎవరన్నా వినిపోయేరు నెమ్మదిగా మాట్లాడమని అదమాయించకుండా, ఏమిటి ఇలా అయిపోతున్నాడేమా అని ధ్యానంతో, పరధ్యానంతో వింటూ కూర్చున్నాను. కొంతసేపటికి, అలా పియానోస్థాయిలో ఎత్తుకున్నవాడల్లా చలవలుకమ్ముతూండగా, థర్మామీటర్ క్రుంగుకుపోతూన్నట్టు హార్మోనియమ్ మధ్యమములోకీ వయోలిన్ మంద్రంలోకీ దిగిపోయి కంజీరా, గమకపు ముక్తాయింపు కడాపటి ఫుణుకుడు దెబ్బతో ఠపీమని ఆగిపోయి, నిరీహతో "వెళ్ళివస్తానోయి" అంటూ లేవడానికి ప్రయత్నంచేశాడు. నాకు ఏమని జవాబు చెప్పడానికీ వెళ్ళమనడానికీ మన సొచ్చిందికాదు.

"పోనీ ఎక్కడికన్నా షికారు బయలుదేరుదామా?" అన్నాను కొంచెం హుషారుగా – ఆ వాలకం ఒక్కక్షణమైనా మరపించుదామని. కాని నజర్థద్యోతకంగా తలఊగించి ఏదో ఆలోచించుకుంటూనే, నిలువుచూపులతో లేచి వెళ్ళిపోయినాడు.

నాకు మనస్సు నీరైపోయింది. కదలడానికి బుద్ధి

పుట్టిందికాదు. కోటు చిరాకుతో ఊడబెరికి, వంకెకువిసిరేసి, దమ్ము ఆరకుండా సిగరెట్టుమీద సిగరెట్టు నోరు బెరడెక్కేదాకా ఊదేసి అంతవరకున్నా మహామజాగా నడుస్తూన్న నవలపేజీ తిరగక, టీమీదకన్నా మనసుపోక, రాత్రంతా నానాగందరగోళపడి ఉలికులికిపడుతూ శంకరంమీద కునికి నప్పుడల్లా పీడకలలుకంటూ, కన్ను మూసీమూయక, పొద్దు పొడవగా నే పక్కమీదనుంచి లేచి అమ్మమ్మను ఉరుకులూ పరుగులూ ఎత్తించి కాఫీకాయించి, తాతగారు నిదురలేవక ముందే ధనస్సు చేసేశాను. సైకిలు వేసుకుని, మళ్ళా భోజనం వేళదాకా చాంద్రాయణంచేసి మనసు సాఫీచేసుకువద్దామని తయారీగా, కిటికీ అడ్డుకమ్మి గాడిమీద అద్దంనిలిపి షేవ్ చేసుకుంటూ బుగ్గలు పూరించడానికి పైకైనప్పుడల్లా వంట బట్టివున్న ఇంగ్లీషుట్యూనులో యేదో ఒక బార్ ఈలతీస్తూ ఉదయించడానికి మొరగెత్తుతూన్న వెలుగుముద్దను చూస్తూ పక్కకన్నా మరలకుండా నిటారుగా ఉన్నాను.

"ఎవరా కవికుమారుడు?"

—తాతగారు, గుమ్మానికి చేరగిలపడి జంధ్యపుపోగులు కొననోటితో సూటాహుటి మీటి సరిజేసుకుంటూ, అదోరకం కొంటెనవ్వుతో నిలుచుని ఉన్నాడు. నేను ఆయనకు జవాబు చెప్పకుండా, వెనుకకు తిరిగిచూడకుండా, రేజర్‌ను చెంపలమీద స్వారిచేయించుకుంటూ, మాట వినిపించనట్లు ఊరుకున్నాను. హెచ్చరికలుగా అంగవస్త్రం పింజెవిప్పి ఝాడించారు. అప్పటికీ వినిపించుకోకపోవడం చూసి, నాకు దగ్గరగావచ్చేసి...

"ఎవరుబాబూ ఆ పుంభావ సరస్వతి ?" అని ప్రశ్న మెలివేశాడు. ఈలోపుగా గడ్డం నున్ననై పోయింది. క్రీమ్ రాచుకుంటూన్నాను. ఇంతకుపూర్వంలాగా నోరు మెదప లేనని వంకపెట్టి మౌనంగా నెట్టుకురావడానికి వీలులేదు.

"నా స్నేహితుడు" అన్నాను విధిలేక—ఏదోమాట చెప్పాలికదా అని. ఆయన ఇందులో చెణుకు గ్రహించ లేదనా ? కాని, ఆ మెట్టువిడిచి పై కోటిలో...

"అవునులే - ఏమిటి విశేషం ?"

ఆ ప్రశ్నకు అర్థములేదన్నట్టు ఆయనవంక చూడ బోయినానుగాని, వేయబోయే పేచీ ముందుగానే గ్రహించి, కాపుమీదఉండే పహిల్వానులాగా చూపు కలపకుండా,

"మరి, అలా ఉన్నాడేం ?" అని రెట్టించాడు.

"ఏలా ?"

"అమావాస్య ప్రేయసిమీది అనురాగాన్ని ఛందో బద్ధంచేసే కవికిశోరంలాగా !"

ఆ ఏత్తిపొడుపు, మాటలలోకోరడనం నన్ను పరాకు పెట్టేసినవి. చెప్పకూడదన్నమాట మరచిపోయి, మనసు విడిచి...

"పాపం! ఏంచేస్తాడు? అతని జీవితాకాశాన్ని విషాద మేఘము లలముకున్నవి" అని, తెలివితక్కువ గడుసురకంగా సమాధానమిచ్చాను. తాతగారు వింటూ కనులనమోడ్చి కలకలా విప్పి...

"అలాగేం? పద్యాలువ్రాసేది—అయితే, అతడా, నీవా?"

"నీ వేళాకోళాని కేమిలే"

"కాదురా నాయనా. ఆతనికి వచ్చిన విపత్తు ఏమిటి? కాస్త నా చెవినికూడా పడవెయ్యరాదూ? ఎంత అరసికుణ్ణయినా..."

మాట మలిపేయడం చేతగాక తప్పించుకుని బయట పడి అందకుండా పోదామని, నేను—నా వెంటపడి వదల కుండా తాతగారు!

"ఊరుకో. ఆతను వస్తున్నాడు. వింటే బాగుండదు."

కిటికీగుండా దూరాన్నే, రోడ్డుమొగదల కనిపించాడు శంకరం. మాయింటికే వస్తూన్నాడు. తాతగారు దండకాన్ని అక్కడకు త్రెంచేసి ఆప్యాయనంగా నాదగ్గరకు వచ్చి భుజం మీదుగా ఉటాగించి చూసి తలఊపుతూ నవ్వు బిగబట్టి పచారుచేయడం మొదలుపెట్టారు. గబగబ ఎదురువెళ్ళి ఆతన్ని లోపలికి తీసుకువచ్చాను నేను.

"రానోయి, ఇలా కూర్చో" అని ఆయన చొరుచుకు వచ్చి సప్రశ్రయంగా పలుకరించి ఆసీనుణ్ణి చేసి తానుకూడా మాసరసను కుర్చీ ఉపధానంతో దులుపుకుని కూర్చున్నాడు.

"ఇప్పుడే చెప్తున్నాడు, మనవాడు నీ విషయం!"

శంకరం గాభరాతో నావైపు చూశాడు. "ఎంతో ఆప్తుడవుకదా అని" నమ్మి నా హృదయవేదన, నాకోరికలు నీదగ్గర వెళ్ళబుచ్చుకుంటే, ఇలా వంచనచేస్తావా? ఇది నీకు న్యాయమేనా?" అనే నిష్ఠురం అభివ్యక్తపరుస్తూన్నది ఆతని చూపులో.

"నేను చెప్పలేదు. కాని ఈ దేవాంతకుడు ఎలాగో కనిపెట్టేశాడు. మించివచ్చింది కనుక, అయినా, ఈయనకు తెలిసినా ఏమీ ప్రమాదం లేదులే" ఈ భావపరంపర తిరుగు చూపులో గుప్పించాను.

తాతగారు మా సైగల కని కాబోలు ఒకనిమిషం వ్యవధియిచ్చి...

"ఏమిటోయ్ విశేషం?" అని సూటిగా అడిగేశాడు శంకరాన్ని. నాకు మతిబోయి, తెగింపుగా 'ఫరవాలేదు చెప్పేసెయ్యి' అని కడకంటి కదలికతో హుషారు అందించాను. అక్కడితో శంకరం భావతరంగణికి వరదలై పోయినవి.

తటాపటాయించి, దిటవు తెచ్చుకుని, అవ్యక్తంగా "నేను...నా...జీవితం..." గాద్గదికానికి అడ్డుతగిలి ఆయన పకాలున నవ్వుతూ—

"నాకు తెలుసులేవోయ్. అదో ఆకాశం. అందులో అకాలంలో విషాదమేఘాలూ. ఈ సరంజామా కేంగాని— ఇంతకూ ఆ అమ్మాయి ఎవరు?"

గుళ్ళబాకుగా అడిగిన ప్రశ్నకు సాఫీగా జవాబు చెప్ప లేక, అదిరిపోయినాడు.

"ఆ అమ్మాయిని...నేను...మనసార..."

"వరించి ప్రేమిస్తున్నావు, సరేనా: ఇందులో కొత్త ఏముందీ, ఆదికాలాన్నుంచీ వస్తున్నకథేకాదూ? ఎవరు బాబూ, ఆ భాగ్యవతి?"

"పద్మావతి"

"ఓహో! గీతగోవిందం తాలూకా?"

అందరమూ నవ్వేశాము. తాతగారు మళ్ళా అందుకొని,

"అదికాదోయ్ - నా అభిప్రాయం. ఇప్పటి మన వాళ్ళమనసులో నాయికలకన్న - ఎంత పాతబంగారమైనా జయదేవుడి అనంగ సర్వస్వం కొంచెం మెరుగక్కువే కాదా అని."

"కాదు తాతయ్యా, ఈ అమ్మాయి"

"ఎవరో బయటపెట్టకపోతే నాకు ఎలా తెలుస్తుంది చెప్పు? మా హయాంలో గనక అయినా, పదహారేళ్ళు దాటిన పడుచుపిల్లల జాబితా యావత్తూ జిహ్వాగ్రాన నిరంతరం అలా తాండవిస్తూ ఉండవలసిందే! ఇప్పుడు ఇంకా కొంచెం వివరాలు తెలిస్తేనేగాని అందుకునే స్థితిలో లేం కాదూ?"

"చయనులుగారి మేనకోడలు"

"శహాబాస్. ఇక కథ సాగనీ. అయితే పూర్వరంగం ఎంతవరకూ నడిచింది?"

"ఆ అమ్మాయికి నామీద చాలా ఇష్టమున్నట్టుంది"

"ఆలాగే. మరి అభ్యంతరం ఏముంది?"

"కాని, ధైర్యంచేసి పలుకరించలేకుండా ఉన్నాను"

"ఏమిటో అంతా కొత్తగా ఉందోయ్ నాకు. తెలియక అడుగుతాను - నీవు ఎలా గ్రహించగలిగావంట, ఆ చిన్నదానికి నీమీద మనసుందని?"

"ఒక్కచూపులో తెలియదూ?"

"ఆహాఁ, నిరభ్యంతరంగా! ఇక ఆలస్యం దేనికి?"

"తాతగారూ మన్నించండి, స్వోత్కర్ష చేసుకుంటూన్నందుకు : ఆ అమ్మాయి దివ్యప్రణయైకరూపిణి. ఆమె ప్రేమచంద్రికలలో నా కావ్యవాణి పులకించాలి."

మాయలోకం కలత లెరుగలేని అమాయిక అర్భకుడై పోయినాడు తాతగారు చూపులలో.

"ప్రబంధనాయికలాగున్నదే" అని ఊదాడు.

"విద్యావతి నా వేదనను గ్రహించి అనుతాపపడగల ప్రౌఢ. ఎన్నడు ఈ దీనుణ్ణి అనుగ్రహిస్తుందో కదా!"

"సరేకాని -అనుగ్రహించడం అంటే అంతసులభువుగా జరిగేవనా బాబూ, యీ కలికాలంలో. ప్రేమగీతాలేమైనా వ్రాశావా?"

"అహో! వెన్నెలవిరిసిపోతూన్న నిశాప్రశాంతసమయాల్లో రాల్గరగించే ఫణతితో ఆమె యింటి ఎదుటి వచ్చిక బయలున విడిసి పఠించాను"

"చెప్పవేం, మరి"

చాలాసేపు ఆలోచించారు తాతగారు. ఆలోచనలో నుంచి ఓపట్టున గుక్కతిప్పుకుంటూ, ప్రసన్నభావంతో శంకరాన్ని తనవెంట రమ్మని పిలుచుకుని వీధిలోకి వెళ్ళిపోయినాడు.

ఆమరునాడు సాయంకాలం టీనింపి, జీనజ్యోతిని ప్రజ్వలించుకుని శంకరం ఏమైనాడో, ఉదయంకూడా కనబడలేదు కదా, పోయి కలుసుకుందామని బయలుదేరబోయే సమయానికి, "నేనూ వస్తూన్నాను ఆగు" మని కొంచెంసేపు నిలిపివేశారు తాతగారు. స్థవిరరమాకుమారుడిలాగా వీళ్లై

నంత జాగ్రత్తగా అలంకరించుకున్నాడు. ఉపానహద్వయికి పాదానుసంధానంచేసి, పాలకఱ్ఱ చేతనందుకుని, నేను "ఎక్కడిదాకా" అని అడిగినమాటకు జవా బివ్వకుండానే పయనం సాగించాడు.

సన్నని వెన్నెల వచ్చింది. నేను దిక్కులుచూడకుండా తలవంచుకొని, తాతగారివెంట నడిచాను. శంకరంయింటి ఛాయలకు వచ్చాము. లోపలికి పోకుండా అక్కడే ఆగి పోయినాము. కొంతసేపటికి వీథిచివరను పద్మావతి కనుపించింది.

తిన్నగా, బెదరకుండా సిగ్గుపడకుండా మాదగ్గరకు వచ్చేసింది. నేను బిత్తరపోయినాను. తాతగారు ఆ అమ్మాయిని కనుసైగతోనే కుశల ప్రశ్న చేసి, వెళ్ళిపోయినతరువాత నావైపు తిరిగి...

"నవ్వకుండా చూడగలిగితే రా" అన్నాడు. నాకు అర్థం అయీ, కాకా ఊరుకున్నాను.

"నవ్వావు కదూ?"

ధైర్యంచాలకపోయినా విధినతుగా తలఊపవలసి వచ్చింది. కాని అంతలో తెంపుచేసుకుని,

"తప్పుకాదూ" అని అతురమతురం తేల్చి, జంకుతూ అడిగాను. ఆయన నవ్వుతూ...

"యాన్యస్మాకగ్ం సుచరితాని"

తాని త్వయా సేవితవ్యాని" అంటూ స్వరయుతంగా లాలనతో ఆజ్ఞాపించి "నవ్వేవుసుమా, కూడ" దని చుక్క

మీద వేలు వేసుకుచూపి, నాచేయి పట్టుకొని రెండోచేత్తో తలుపుత్రోసి లోపలకు ప్రవేశించాడు.

హాలులోనుంచి తిన్నగా వసారావైపు వెళ్ళి సరాసరి తోటగుమ్మం సమీపించాము. తాతగారు నన్ను అక్కడ నిలిపి 'తలుపు నెమ్మదిగా చప్పుడుచేయకుండా సందుచేసి, తొంగిచూస్తూండు. నవ్వేవా, ఏమాత్రమైనా అలికిడి అయిందో వృథాగా సిద్ధాన్నం చెడిపోతుంది సుమా" అని గట్టిగా హెచ్చరించి ఇంకోవేపు వెళ్ళాడు.

తలుపుదాకా పోయి, సందేహించి, వెనక్కు తగ్గి మళ్ళా, మనసు కుదురుపరచుకొని, ఏమైనా సరేనని, తలుపు సద్దుచేయకుండా ఓ రెక్క నొక్కిపట్టి, గడియ ఆడకుండా అందుకుని లాగేను.

చూశాను, చూస్తూన్నాననే స్పృహకూడా లేకుండా అయిపోయి, నవ్వుకున్నానో ఏమో జ్ఞాపకంలేదు. ప్రభూ! ఆ దృశ్యం వర్ణనాతీతం.

నాచూపు యెదురుగా కుడివైపున పదిగజాల దూరాన ఒత్తుగా పొదరిల్లుగా తీగెలల్లుకునిపోయిన జాజిపందిరినీడను సుసజ్జితమైన పూలపాన్పు. కొంచెం ఎడంగా పెద్ద మేజా మీద పూర్వకాలపు శోభనంగదుల్లో తారసపడే అనవసరపు సామాగ్రి. నేలజారుగా మోపెడేసిపూలతో రెండు దండలు.

అవతలగా, కటికనేలమీద ఎలమావిగుబురుక్రింద చెల్లాచెదరుగా పోగుపడిఉన్న రకరకాల పూలరాశిమీద ఆపసోపాలుపడుతూ, దొర్లుతూ, లేచి కూర్చుంటూ మన్మథో

పాలంభన పద్యపాదాలు అపశ్రుతిలో పలపరిస్తూ శంకరం! కుంభకోణం మంచిగంధం ఒళ్ళంతా పట్టించుకున్నాడేమో, మొదటికోటింగ్ అయిన పులివేషగాడిలాగున్నాడు. ఈస్థితిలో మరోమూలనుంచి ఆ అమ్మాయి ఆ ప్రాంతానికి వస్తూన్నది మందగమనంతో. నునుసిగ్గుతళుకుతో అడుగులు తడబడుతూండగా వచ్చి కొంచెందూరాన నిలుచున్నది.

శంకరం పద్మావతిని చూడగానే, స్ప్రింగులమీద కాలు వేసినట్టు ఎగిరి నిలుచున్నాడు. నిలువకుండానే చేతులు చాపి, ప్రణయసంబోధనలు సమాసాలుగా కురిపిస్తూ ఆమె చాయలకు పరుగుతీస్తూ ఉద్వేగం ముమ్మరమై దోవబెడిసి, మేజామీదుగా బోల్తాకొట్టేశాడు.

ఆ అమ్మాయి పకాలున నవ్వేసింది. నవ్వులో లయలు తేలుస్తూ "అయం ముహూర్త స్సుముహూర్తోస్తు" అని సాగతీస్తూ తాతగారుకూడా దయచేశారు.

శంకరం పడ్డపాటు అంతకుముందు చూడనట్టుగా చూసి ఆగి ఆతురత చూపుతూ దగ్గిరికి వచ్చి "అదేమిటోయ్" అంటూ చేయి ఆసరాతో లేవదీసి నిలిపించి అంటుకున్న పూలరేకలు దులుపుతూ పరకాయిస్తూ...

"నిజంగా వసంతుడిలా గున్నావు తండ్రీ" అని అభినందించడం నెపంగా పద్మావతి మరీ విరగబడిపోయింది.

"ఇదుగో నీ ప్రేమనిధానం. ఈమె పల్లవ కోమల పాణిని" అంటూ సిగ్గునటనలు పోతూన్న ఆ అమ్మాయి పిడికిలి విడిపించి పట్టుకువచ్చి శంకరంచేతికి కలిపాడు. ఆతడు పేదబావడు పెన్నిధినిలాగా ఒడుసుకోవడంలో వేళ్ళ

నలిగినవి కాబోలు పద్మావతి కెవ్వుమని ఒక్కగుం
గుంజింది. నాయకుడు నాయికపాదతలాన కూలబడిపో
నాడు - ఒళ్ళు మరచిపోయి. కళ్ళు అక్కడ అప్పగించే
ఉన్నానేమో తగునా అన్న విచారణేలేకుండా చిన్నతన
అలవాటు ఎడువు తెచ్చుకుని తర్జనిమడిమతో నాలుకమడ
వేసి గింగురులుగా ఈలలు కొట్టేశాను. విని దద్దరిల్లుతు
ఉరికి అక్కడినుంచి దౌడు అందుకున్నాడు శంకరం. తా
గారూ పద్మావతీ కరువుదీరా నవ్వుకున్నారు. నవ్వుకుంటూ
నడచివచ్చి తలుపునెట్టారు. "ఇక వెళుదామా" అన్నార
ఆయన.

మాతో కొంతదూరం కలిసివచ్చి, దోవలో వి
పోయింది పద్మావతి. ఆమె వెళ్ళిపోయినతరువాత నేన
ధూకుడుగా "ఏమిటి తాతయ్యా! ఈ ఆగడం? అన్నాను.

"ఈలా కూర్చుందాం కాస్సేపు" అని ఆయన రోడ్డ
పక్కన మర్రినీడను బైఠాయించాడు. నేనూ చతికిలబడ్డాను.

"సిగరెట్ ముట్టించు" ముట్టించి మళ్ళాప్రశ్నించాను.

"ఏమిటా? శృంగారం. అందులో విరహం"

"నీకు న్యాయమేనా?"

"నాకు చేతనైన సాహాయ్యం చేశాను. నీవూ
చూస్తూనే ఉంటివికదూ దూతీధర్మం."

"ఇక మళ్ళా తలఎత్తుకు తిరుగుతాడా? నాతో
మాట్లాడుతాడా, జన్మకి! నీవు పెద్దవాడవుకదా అని..."

"అనే నేనూ చిలుకకు చెప్పినట్టు చెప్పిచూశాను.
ఊహుం. తల్లిగర్భంలోనుంచే మేహానాడి స్తంభించిపోయిన

ఈ వీళ్ళు ఎందుకు పనికివస్తారండీ. ఎంతసేపూ నిషామీద నిద్రచంపుకుని పద్యాలువేసి... ప్రియురాలు కావాలేం వీళ్ళకి? కలలోఅయినా ఆడపిల్ల మీద చెయివేసిందంటే కంగారుపడుతూ మంచంమీదనుంచి క్రిందకు దొర్లేరకాలు"

"అయితే, ఆ అమ్మాయికి శంకరంమీద..."

"పిచ్చిపిల్ల. మోజుగానే ఉందోయ్. ఈ మూగ నోమురాయుడు పలికితేనా. దోవపోతూ ఆ మెవంక చూస్తేనా? లోపలికి రావచ్చును అనే సూచనతో, ఓమారు మీ కవికుమారుడు దోవను వస్తూంటే వెనుకకుతగ్గి గేటు లోపల నిలుచున్నదట సాభిప్రాయంగా. చూడకుండా పోతూంటే వినిపించాలని గేటు కమ్మీమీద టెలిగ్రాం కొట్టిందట. ఏంప్రయోజనం? ఎందుకువచ్చిన చదువులు?"

"మరి, నీవైతే ఏం చేసేవాడవో?"

"సరి, మనవిషయమైతే గ్రంథం ఇంతవరకూవచ్చేదా? ఆహ్వానించిన తరువాతకూడా ఇంకా ఊరుకోవడమే? ఒక వేళ, అంత అవసరంవస్తే, ఆ అమ్మాయి రాలుగాయితనానికి గేటు బంద్ చేసినా, ప్రహారీపెంచి కట్టించినా అవి లంఘించలేకపోతే ఎందుకొచ్చినట్టోయ్?—తాను విరహంలో మునిగి తేలుతూంటే, నాయిక అభిసారికావేషంతో తనదగ్గిరికి వెదుక్కుంటూవచ్చి...ఏమిటోయ్ వీడిముఖం కోరికలు! శుకసందేశాలూ మొదలైన కాండ యావత్తూ యథావిధిగా జరిగించాలని అనుకున్నానుగాని యెందుకులే అని టూకీగానే పోనిచ్చేశాను. ఈ దెబ్బతో దిమ్మతిరిగి పోతుందిలే."

"ఇక ఆ అమ్మాయి శంకరానికి దక్కుతుందా?"

"దక్కించుకునే తాహతుఉంటే సరి. అయినా మన వాడు ప్రత్యక్షప్రమాణాన్ని లక్ష్యం చెయ్యడు కాదూ?— పోనీ, ఈ వేడి ఇలాగేనిలిచిపోతే వెచ్చవెచ్చగా పద్యాలన్నా వ్రాసుకుంటూ ఉంటాడు. సంపుటంలావున తయారైన తరువాత అచ్చువేసి పద్మావతికి అంకితం ఇచ్చుకుంటాడు. అయ్యేపస అంతవరకే. ఔనా?"

"అంతే నంటావా?"

"కాక మరి. సరేగాని, అయితే ఇంతకూ దేవరవారికి ఆ చాయల ఆశేమైనా ఉందా ఏం?"

—:o:—